జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 24 ఏప్రిల్ 2026 పేజీలు : 14






2 లో..

"తెర" 33వ వార్షికోత్సవ వేడుకలు

# పట్టుదలకు మారుపేరు భగీరథ మహర్షి

జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్
భవితరాలకు ఆ స్ఫూర్తిని అందించాల్సిన అవసరం ఉంది..
సబ్బండ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేయడం ప్రభుత్వ లక్ష్యం
అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సగర సంఘశీ తరపున పని కల్పిస్తాము..
జిల్లాలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు..



8 లో..

## నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంకు శుభ ఆహ్వాన పత్రిక అందజేత

నార్కట్ పల్లి, ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి ): పట్టణంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మే ఒకటవ తారీఖున నిర్వహించబడుతున్న ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి రావలసిందిగా నకిరేకల్ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేముల వీరేశం వినయపూర్వకంగా



ఆహ్వానించారు . ఆహ్వానించిన వారిలో సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, ఐత రాజు యాదయ్య, పుల్లెంల అచ్చాలు గౌడ్, పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, కొండల్ రెడ్డి, రాధారపు బిక్షపతి, మాదాసు నరసింహ, పసునూరి దయాకర్, వేముల నరసింహ పాల్గొన్నారు.

### క్యాన్సర్ల పెరుగుదల -- ముందస్తు
# పరీక్షలు కీలకం..

సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ నిపుణులు
పరీక్షలతో జన్యు ఉత్పరివర్తనలను ముందుగానే గుర్తించవచ్చు..
యువత మేలుకో జాగ్రత్త..
ధూమపానం చేయని వారిలో కూడా క్యాన్సర్ కేసులు..
మెడికల్ ఆంకాలజిస్ట్డా. హరీష్ కాంచర్ల

నల్లగొండ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి ) ధూమపానం చేయని వారిలో, యువతలో కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, వంశపారంపర్య క్యాన్సర్లు కూడా ఆందోళన కలిగిస్తున్నాయని సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ నిపుణులు తెలిపారు. జీవనశైలి మార్పులు, ...మిగతా 2లో




### నగర అభివృద్ధికి, శుభ్రతకు
# ప్రజల సహకారం ఎంతో ముఖ్యం..

సమస్యను తక్షణమే పరిష్కరించాలని
టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశాలు..
వైకుంఠధామంలో విద్యుత్ సదుపాయం కల్పించాలి..
నగర పాలక సంస్థ కమిషనర్ శరత్ చంద్ర



2

# "తెర" 33వ వార్షికోత్సవ వేడుకలు




కోదాడ టౌన్,ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):

"తెర" సాంస్కృతిక కళామండలి 33 వ వార్షికోత్సవ వేడుకల కరపత్రాన్ని ఈరోజు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం 26-04-2026 ఆదివారం సాయంత్రం 7 గంటల నుండి కోదాడలోని జడ్పీ.హెచ్.ఎస్. బాలుర పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ వార్షికోత్సవాల సందర్భంగా "తెర కళా పురస్కారాన్ని" ప్రముఖ గాయకులు,సినీ సంగీత దర్శకులు 'భీమ్స్ సిసిరోలియో' కి "తెర సాహితీ పురస్కారాన్ని" ప్రముఖ గాయకుడు, రచయిత చింతల యాదగిరికి అందిస్తున్నట్లు తెర సాంస్కృతిక కళామండలి గౌరవ సలహాదారులు బద్దం భద్రారెడ్డి, పార సీతయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి, సన్మాన కర్తగా సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐ.పి.ఎస్., తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్, వేనేపల్లి చంద్రరావులతో పాటుగా వార్షికోత్సవ వేడుకలకు ప్రముఖ సినీ హీరో జెమినీ సురేష్, నాన్నెందుకో వెనకబడ్డాడు రచయిత, సినీ దర్శకులు ప్రకాష్ నాయుడు, ప్రముఖ జానపద గాయని సింగర్ శిరీష, భిక్షు నాయక్, బొల్లెద్దు శ్రీ పాల్, యాంకర్ సుజశ్రీ, జూనియర్ సూపర్ సింగర్, నేపథ్య గాయిని ధామిని, పలువురు రంగస్థల కళాకారులు, నాట్యాచార్యులు, జానపద కళాకారులు పాల్గొంటున్నారు. మూడు గంటల పాటు అనేక సాంస్కృతిక ప్రదర్శనలతో కళాభిమానులను ఆకట్టుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మీరా,పోలిశెట్టి బ్రహ్మం, పాలూరి సత్యనారాయణ, యాకూబ్, దర్శకులు తిరుప్, పురుషోత్తం, కోలా శ్రీనివాసరావు, డాన్స్ మాస్టర్ నాగేశ్వరరావు, సతీష్, మొదలగు వారు పాల్గొన్నారు.

# చిట్టిమల్ల స్వాతి నర్సింగరావు గృహప్రవేశానికి పాల్గొన్న రమేష్ గుప్తా

ఆలేరు ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు చిట్టిమల్ల స్వాతి- నర్సింగరావు గృహప్రవేశంలో పాల్గొన్న ఐవిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పొద్దుటూరు రమేష్ గుప్తా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అని చూడకుండా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు రుణపడి ఉంటానని ఆయన అన్నారు. ఆలేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమట్ల మఠం సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ల పెరుగుదల -- ముందస్తు పరీక్షలు కీలకం..

సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ నిపుణులు

పరీక్షలతో జన్యు ఉత్పరివర్తనలను ముందుగానే గుర్తించవచ్చు..

యువత మేలుకో జాగ్రత్త..

ధూమపానం చేయని వారిలో కూడా క్యాన్సర్ కేసులు..

మెడికల్ ఆంకాలజిస్టడా. హరీష్ కాంచర్ల

(మొదటి పేజీ తరువాయి)




పర్యావరణ కారకాలు, జన్యు ఉత్పరివర్తనలు దీనికి ప్రధాన కారణాలు. ఎన్. జి. ఎస్, పి.సి.ఆర్ వంటి అధునాతన పరీక్షలతో జన్యు ఉత్పరివర్తనలను ముందుగానే గుర్తించవచ్చు. లిక్విడ్ బయాప్సీ అనే సాధారణ రక్త పరీక్షతో ప్రమాదం ఉన్న కుటుంబ సభ్యులకు కూడా ముందస్తు స్క్రీనింగ్ సాధ్యమవుతుంది. టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీ వంటి చికిత్సలు మనుగడ రేటును, జీవన నాణ్యతను మెరుగుపరుస్తున్నాయి అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రోడ్డులో గల మనోరమా హోటల్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్, యశోద హాస్పిటల్స్ డా. హరీష్ కాంచర్ల మాట్లాడుతూ.. "యువత, ధూమపానం చేయని వారిలో కూడా కేసులు పెరుగుతున్నాయి. అధునాతన పరీక్షలు, చికిత్సలతో వ్యక్తిగతీకరించిన వైద్యం అందించగలుగుతున్నాం. లక్షణాలు రాకముందే స్క్రీనింగ్ చేయడం వల్ల ఫలితాలు మెరుగవుతాయి" అని అన్నారు. క్యాన్సర్ కుటుంబ చరిత్ర ఉన్నవారు జన్యు సలహా, సకాల స్క్రీనింగ్ చేయించుకోవాలని యశోద హాస్పిటల్స్ సూచిస్తోందని అన్నారు. యశోద గ్రూప్ 3 దశాబ్దాలుగా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని,సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్‌పేట్, హైటెక్ సిటీలలో 4000 పడకలతో 4 ఆసుపత్రులు. అత్యాధునిక సాంకేతికత, నిపుణులతో సరసమైన ఖర్చులో ప్రపంచ స్థాయి వైద్యం అందుబాటులో ఉందని అన్నారు. వివరాలకు వినోద్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ 9063815098 ను సంప్రదించాలన్నారు.

# నగర అభివృద్ధి కి, శుభ్రతకు ప్రజల సహకారం ఎంతో ముఖ్యం..

సమస్యను తక్షణమే పరిష్కరించాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశాలు..

వైకుంఠధామంలో విద్యుత్ సదుపాయం కల్పించాలి..

నగర పాలక సంస్థ కమిషనర్ శరత్ చంద్ర

నల్లగొండ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి )

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం, సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, మేయర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ గురువారం డివిజన్ నెం. 23, హిందూపూర్ వైకుంఠధామాన్ని సందర్శించారు. మొదటగా, డివిజన్ నెం. 23 లో రోడ్డు సమస్యపై వచ్చిన ఫిర్యాదును కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించి, ఇరు పక్షాల పత్రాలను సమగ్రంగా పరిశీలించి, సమస్యను తక్షణమే పరిష్కరించాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి, కమిషనర్ హిందూపూర్ వైకుంఠధామాన్ని సందర్శించి అక్కడి పరిశుభ్రత, నిర్వహణ పరిస్థితులను సమీక్షించారు. సమాధి స్థలాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు శానిటరీ జవాన్ల క్రమం తప్పకుండా శుభ్రపరిచే పనులు నిర్వహించాలని శానిటరీ సూపర్వైజర్‌కు ఆదేశించారు. అలాగే, వైకుంఠరథాల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు. ఇంజనీరింగ్ సిబ్బందికి వైకుంఠధామంలో విద్యుత్ సదుపాయం కల్పించడం, వైకుంఠరథాలను భద్రపరచడానికి షెడ్ నిర్మించడం, ప్రజలకు సౌకర్యవంతంగా ఉపయోగపడే విధంగా అన్ని అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని కమిషనర్ స్పష్టం చేశారు. వైకుంఠరథాల సరైన నిర్వహణ, వినియోగం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నెం. 23 కార్పొరేటర్ శ్రీ మొహమ్మద్ మహబూబ్ అలీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. అశోక్ అసిస్టెంట్ ఇంజనీర్ దిలీప్, టౌన్ ప్లానింగ్, బిల్డింగ్ అధికారి అబ్దుల్ రెహ్మాన్ , శానిటరీ సూపర్వైజర్ గద్దం శ్రీనివాస్ , శానిటరీ జవాన్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు. నగర అభివృద్ధి కి, శుభ్రతకు ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని, ఏవైనా సమస్యలు ఉంటే మున్సిపల్ అధికారులకు తెలియజేయాలని కమిషనర్ కోరారు.

# పాఠశాల స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 23, ( ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని కోల్ ముంతల్ పహాడ్ (రైతు వేదిక) గ్రామపంచాయతీ పరిధిలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రతిష్టాత్మక ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో గౌరవ ఆర్ అండ్ బి అండ్ సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఎంపీ రఘువీర్ రెడ్డి పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే బాలు నాయక్ అధికారులు కలిసి శంకుస్థాపన జరిగే ప్రాంగణాన్ని పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించిన ఏర్పాట్లు, స్థల పరిస్థితులను సమీక్షించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ప్రాంతంలో విద్యా రంగ అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ కీలకమని, ఆధునిక సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మండలానికి చెందిన సర్పంచులు, నాయకులు, ఆర్డీవో, ఎంఆర్ఓ తదితరులు పాల్గొన్నారు.అలాగే శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా ఆర్.రవీందర్ బాధ్యతల స్వీకరణ !



**మోత్కూరు, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):**

మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఆర్ రవీందర్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించిన ప్రభ జస్టిస్ ఈ నెల 17న డిప్యూటేషన్ పై డిప్యూటీ సెక్రటరీగా ఇంటర్మీడియట్ బోర్డులో నియమితులయ్యారు. దీంతో లెక్చరర్లకు బుధవారం జరిగిన ప్రమోషన్ కౌన్సిలింగ్లో ఆర్. రవీందర్ ను మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా నియమిస్తూ ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రిన్సిపాల్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమంలో హైదరాబాదు మహబూబియా, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిత్రం యాదగిరి, నార్కట్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఎండి.ఇస్మాయిల్, గణిత శాస్త్ర సీనియర్ లెక్చరర్ కోటేష్ ఆయన వెంట ఉండగా మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఏం.పరశురాములు, లెక్చరర్లు కడారు నరసింహారెడ్డి, సిహెచ్. లింగస్వామి, ఎం.సతీష్, ఏ. హరికృష్ణ , ఎం.మల్లికార్జున్, డి.మంజుల, కార్యాలయ సిబ్బంది ఎలిమినేటి నాగరాజు, ఎండి.జాకీర్ తదితరులు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ కు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.

# గ్రామీణ వైద్యుల మహాసభకు ఎమ్మెల్యే సామెల్ కు ఆహ్వానం

**మోత్కూరు, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఈ నెల 28న మద్ది నరసింహారెడ్డి గార్డెన్లో జరిగే జిల్లా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం తొమ్మిదో వార్షికోత్స మహాసభకు ఆహ్వానిస్తూ గురువారం మోత్కూర్ కు విచ్చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కు ఆహ్వాన పత్రాన్ని ఆ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్య సంఘం మండల అధ్యక్షులు గనగాని



నరసింహ గౌడ్, రెడ్ క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, రఘువర్ధన్, ఎడ్ల యాదగిరి రెడ్డి, యుగంధర్, నర్సింగరావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ ను వెంటనే రద్దు చేయాలంటూ....! హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 23,( ప్రజాజ్యోతి ):**

కాంగ్రెస్ సర్కార్ అమల్లోకి తెచ్చిన యూరియా యాప్ ను రైతు ప్రయోజనాల దృష్ట్యా తక్షణమే రద్దు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రైతు బంధు సమితి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టులో ప్రజాప్రయోజ న వ్యాజ్యం (పిల్) దాఖలు చేసినట్లు తెలిపారు. చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తో పాటు మరో నలుగురు రైతులు దాఖలు చేసిన పిల్ పై హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్ తో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ఈ మేరకు 2 వారాల్లో సమగ్ర కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సీజే తో కూడిన ధర్మాసనం ఆదేశించింది. హైకోర్టులో పిటిషనర్స్ తరఫున పాశం రవీందర్ రెడ్డి వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో దాదాపు 70 లక్షల మంది రైతులు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని .రైతుల్లో అధిక శాతం మంది నిరక్షరాస్యులన్నరన్నారు . వీరిలో చాలా మంది దగ్గర స్మార్ట్ ఫోన్స్ లేవు. కొద్ది మంది వద్ద స్మార్ట్ ఫోన్ ఉన్నా యూరియా యాప్ డౌన్ లోడ్ చేసుకొని ఫోన్లో యాప్ ద్వారా బుక్ చేసుకొనే పరిజ్ఞానం లేదన్నారు. దీనివల్ల రైతులంతా వ్యవసాయఅధికారులపై, ప్రయివేట్ నెట్ సెంటర్లపై ఆధారపడాల్సిన దుస్థితి ఉన్నదని, యాప్ ద్వారా యూరియా బస్తాలు బుక్ చేయించుకోవాలంటే ఇతర సంస్థలపై రైతులు ఆధారపడి అధిక మొత్తంలో డబ్బులు చెల్లించాల్సి వస్తున్నదన్నారు . అంతేగాకుండా రైతులంతా వారి వ్యవసాయ పనులను వదిలిపెట్టి యూరియా బస్తాల కోసం క్యూ లైన్లలో నిలుచోవాల్సిన దుస్థితి నెలకొంది. యూరియా కోసం రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.ఎకరానికి కనీసం ఒక బస్తా ఒకేసారి వేయాల్సిన అవసరముంది. 10 ఎకరాలు ఉన్న రైతుకు యాప్ ద్వారా బుక్ అయినట్లయితే 7 బస్తాలు మాత్రమే ఇస్తున్నారు. దీనివల్ల మిగతా 3 ఎకరాలకు బస్తాలు దొరకడం లేదు.15 రోజుల తరువాత



మిగతా బస్తాల కోసం యాప్ ద్వారా బస్తాల కోసం బుక్ చేసుకున్నా ఒక బస్తా కూడా ఇవ్వడం లేదన్నారు . రెండో విడతగా కూడా యూరియా వేయాల్సిన అవసరం ఉన్నది. 15 రోజుల కాలవ్యవధి తర్వాత కూడా 5 -6 బస్తాలు కూడా దొరకని దుస్థితి ఉన్నదని,ఈ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవడానికి కౌలు రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సెకన్లలో స్టాక్ మాయమవుతున్నది. అంతేగాకుండా కౌలు రైతులకు ఓటీపి చేప్పే లోపే స్టాక్ యమవుతున్నది. కౌలు రైతులు యూరియా బస్తాలు పొందాలంటే రైతుల పాసు పుస్తకాలు సమర్పించాల్సి ఉంటుంది.అసైన్ ల్యాండ్ ఉన్న రైతులు అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చిన్న, సన్న కారు రైతులంతా యూరియా యాప్ ను ఎత్తి వేయాల్సిందిగా ముక్తకంఠంతో కోరుతున్నారన్నారు . ఈ యాప్ ఇలాగే కొనసాగినట్టయిటే రైతులు బ్లాక్ మార్కెట్స్ బాట పట్టాల్సిన రోజులు ఇలాగేకొనసాగుతాయని,రైతులు యూరియాను సక్రమంగా వేయకపోయి నట్టయితే పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోతుందన్నారు . రైతులు తీవ్రంగా నష్ట పోవాల్సి వస్తుందన్నారు. ఆయన వెంట అంగోతు హాతీరాం నాయక్, మట్టపల్లి సైదులు, వేణుగోపాల్ రావు, పులి జగదీష్, హమీద్ షేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘోష్ కమిషన్ కాదు... “పీసీసీ కమిషన్”

## కేసీఆర్ కుటుంబంపై లక్ష్యంగా గోష్ కమిషన్: మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శలు

**నడిగూడెం, ఏప్రిల్ 23 , ప్రజా జ్యోతి:**

కాలేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి ఘోష్ కమిటీ ఇచ్చిన నివేదికలు తప్పుడు వివరాలపై ఆధారపడి ఉన్నాయని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు.గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించినది “పీసీ ఘోష్ కమిషన్ కాదు, పీసీసీ కమిషన్‌గా మారింది” అని మండిపడ్డారు. గోష్ కమిషన్ చర్యలు పూర్తిగా కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్నవేనని ఆయన పేర్కొన్నారు.బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు.టీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి భయపెట్టాలనే కాంగ్రెస్ ప్రభుత్వ యత్నాలు విఫలమవుతాయని, తాము ఎలాంటి ఒత్తిడికీ లోనుకాకుండా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూరియా సరఫరా, ధాన్యం కొనుగోలు వంటి కీలక అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థుడిగా నిలిచారని విమర్శించారు.భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గతంలో జరిగిన ఘటనలపై చర్యలు తీసుకోకపోవడం ఎందుకని ప్రశ్నించిన మల్లయ్య యాదవ్, కేసీఆర్‌పై మాత్రం ప్రత్యేకంగా దృష్టి పెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలు సస్యశ్యామలంగా మారి, తెలంగాణ దేశంలోనే వరి ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు.ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై టీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆయన చెప్పారు. జగిత్యాలలో కేసీఆర్ నిర్వహించిన సభతో పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొన్నదని తెలిపారు. ఈ సందర్భంగా కాగిత రామచంద్రపురం గ్రామానికి చెందిన లీల బిక్షంను టీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తూ పార్టీ కండువా కప్పారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, అనంతల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, నలమాధ నారాయణరావు, దొడ్డి నరసింహారావు, షేక్ జలీల్, కందిబండ సత్యం, కోలా ఉపేందర్, దున్న సుధాకర్, మేకల గంగరాజు, మేకల వీరబాబు, కాసాని ఉపేందర్, పుట్ట సీతయ్య, లేళ్ల లింగయ్య, రణబోతు రామ్ రెడ్డి, లేళ్ల వెంకన్న, చింతకుంట్ల వెంకటరెడ్డి, ధనియాకుల కృష్ణమూర్తి, లేళ్ల వీరబాబు, బిక్షం పాల్గొన్నారు.



# విద్యార్థుల విద్యా ప్రగతికి తల్లిదండ్రులు-- ఉపాధ్యాయుల సమావేశాలు ఎంతో ఉపయోగకరం : అదనపు కలెక్టర్ భాస్కరరావు

భువనగిరి, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి న్యూస్):




తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల విద్యా ప్రగతి, ప్రవర్తన, హాజరు, ప్రతిభ వంటి అంశాలపై సమగ్రంగా చర్చించవచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు.గురువారం 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా భువనగిరిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశాల ద్వారా విద్యార్థుల బలాలు, బలహీనతలను గుర్తించి, వాటిని మెరుగుపరచేందుకు తగిన సూచనలు అందించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల అభ్యాసంపై ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడే అవకాశం కలుగుతుందని అన్నారు. పిల్లల అభ్యాసంలో ఉన్న సమస్యలను త్వరగా గుర్తించి పరిష్కరించవచ్చని, ఉపాధ్యాయులు కూడా తల్లిదండ్రుల అభిప్రాయాలను వినడం ద్వారా విద్యార్థుల వ్యక్తిగత పరిస్థితులను అర్థం చేసుకుని, బోధన విధానాల్లో అవసరమైన మార్పులు చేయగలరని పేర్కొన్నారు. ఈ పరస్పర సంబంధం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, చదువుపై మరింత ఆసక్తిని కలిగిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థుల తల్లిదండ్రులను అదనపు కలెక్టర్ భాస్కరరావు సన్మానించారు. అలాగే విద్యార్థులకు ప్రగతి నివేదన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం

నాగార్జునసాగర్,ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి

వేసవి సెలవుల్లో విద్యార్థులు కేవలం ఆటలకే పరిమితం కాకుండా,రోజుకు కనీసం రెండు గంటల పాటు చదువు కోసం కేటాయించి విజ్ఞానాన్ని పెంపొందించుకో వాలి అని నాగార్జునసాగర్ మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ అన్నారు.గురువారం పాఠశాలలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మన పాఠశాల నుండి ఎస్.ఓ.ఈ.కి కేవలం ఒకరిద్దరు మాత్రమే ఎంపికయ్యేవారు.కానీ ఈ విద్యా సంవత్సరంలో మన విద్యార్థులు రికార్డు స్థాయిలో 14 మంది విద్యార్థులు ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించడంలో మన బీసీ




గురుకుల విద్యాలయాల సొసైటీ సెక్రటరీ సైదులు,అందిస్తున్న సహకారం మరువలేనిది.వారి ప్రోత్సాహం వల్లే ఈరోజు మనం ఇలాంటి ఉత్తమ ఫలితాలను సాధించగలిగాం,ప్రస్తుతం ఎండలు చాలా తీవ్రంగా ఉన్నాయి,విద్యార్థులంతా ఉదయం10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎండలోకి రాకుండా వడదెబ్బ తగలకుండా ఇంట్లోనే ఉంటూ మజ్జిగ, నిమ్మరసం,కొబ్బరి నీళ్లు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలి. సెలవుల్లో చదువుపై పట్టు కోల్పోవద్దు.రోజుకు




కనీసం రెండు గంటలు పుస్తకాలతో గడపండి.కథల పుస్తకాలు చదవడం ద్వారా భాషా నైపుణ్యం పెరుగుతుంది.అలాగే ప్రతిరోజూ కాపీ రైటింగ్ రాస్తూ మీ చేతిరాతను అందంగా తీర్చిదిద్దుకోండి.స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండి యోగ వ్యాయామం అలవాటు చేసుకోండి,అలాగే పిల్లలు సరదాగా ఈత కోసం చెరువులు,కాలువల వద్దకు వెళ్తుంటారు.అలాంటి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి, తల్లిదండ్రులు పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలి.ఈత నేర్చుకోవాలన్నా అది పెద్దల సమక్షంలోనే ఉండాలని ఆయన సూచించారు,ఈ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా వివిధ తరగతుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి,వారి తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ శాలువాతో ఘనంగా సన్మానించారు.విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏటీపీలు,సంతోష్,సరిత, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులను ఇబ్బంది పెడుతున్న మిల్లర్లు

## ....ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు

,రాజాపేట, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి )ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏ రకం వడ్లకు బీ రకం ధర చెల్లిస్తామని మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడుతున్నారని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాజాపేటలో విలేకరులతో మాట్లాడారు. వరి ధాన్యానికి ఏ గ్రేడ్ అని సర్టిఫికెట్ ఇచ్చి కాంటావేసి రైస్ మిల్లు కు తరలించిన ధాన్యాన్ని దిగుమతి చేసిన తర్వాత బి గ్రేడ్ కిందనే డబ్బులు వేస్తామని అంటున్నారన్నారు. రైస్ మిల్లర్లు ప్రతి సెంటరు తిరుగుతూ మీరు బి గ్రేడ్ గానే సర్టిఫైడ్ చేయాలని సెంటర్ ఇన్చార్జిలను ఇబ్బంది పెడుతున్న వైనం మండలంలోని కొనుగోలు కేంద్రాలలో నడుస్తుందన్నారు. ఆరుగాలం కష్టపడిన అన్నదాతను ఇబ్బంది పెడితే రైతులతో కలిసి ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

# శ్రీ వాసవి మాత జయంతి రాష్ట్ర పండుగగా ప్రకటించడం సంతోషకరం......

## రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్.....


రాజాపేట, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి ) ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వైశాఖ శుక్లపక్షం దశమి రోజును రాష్ట్ర పండుగగా జరుపుకోవాలని ప్రభుత్వం ప్రకటించడం ఆనందదాయకమని రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత లకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. గొప్ప నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీ వాసవి మాత ఆశీస్సులు నిండుగా ఉండాలని ఆశించారు.



# భగీరథ మహర్షి పట్టుదలకు ప్రతీక -- అదనపు కలెక్టర్ భాస్కరరావు

భువనగిరి, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి న్యూస్):

భగీరథ మహర్షి పట్టుదలకు ప్రతీక అని, ఆయన త్యాగం, కృషి, పట్టుదల ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు.గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డితో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భగీరథ మహర్షి గంగా నదిని స్వర్గం నుంచి భూమిపైకి తీసుకువచ్చిన గొప్ప తపస్వి అని కొనియాడారు. ఆయన జీవితగాథలోని త్యాగం, దీక్ష, పట్టుదల నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.అనంతరం అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, కార్యదర్శులు, అధ్యక్షులు తదితరులు భగీరథ మహర్షి చిత్రపటానికి అంజలి ఘటించి నివాళు లు సమర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి సాహితి, ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి, కుల సంఘాల నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# సిద్ది రాములు మృతి పార్టీకి తీరని లోటు.... మాజీ ప్రభుత్వ విప్ సునిత మహేందర్ రెడ్డి



రాజాపేట, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి ) రఘునాథపురం మాజీ సర్పంచ్ గుర్రం సిద్దిరాములు మృతి పార్టీకి తీరని లోటు అని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రఘునాథపురం గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం సిద్ధిరాములు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట పార్టీ నేతలు ఉన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపిన చిరుమర్తి లింగయ్య



నార్కట్ పల్లి, ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి): నార్కట్పల్లి బస్సు డిపో వద్ద ఆర్టీసీ ఆఫీసు రక్షణ కోసం, సమస్యల సాధనకు ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు నకిరేకల్ మాజీశాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు బిఆర్ ఎస్ పార్టీ తరఫున మద్దతు తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. అధికార దాహంతో, అబద్ధాలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ రక్షణ, సమస్యల పరిష్కారం కోసం వచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఆర్టీసీ కార్మికులకు అండగా నిలవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి కర్ణాకర్ రెడ్డి, కొప్పు శ్రవణ్ గౌడ్, మేకల రాజిరెడ్డి, పాల్గొన్నారు.

# అంగన్వాడీ లో గ్రాడ్యుయేషన్ డే

**మోత్కూరు, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):**

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం లోని 1, 2 అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. అంగన్వాడీ ల్లో చిన్నారులకు పౌష్టికాహారం,ఆటలు,పాటలు ఏ,బీ,సి,డి లు నెంబర్స్ నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చింతల విజయ, సునిత, ఆయా మమత ,చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.



# టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో కేంద్ర బృందం పర్యటన

**భువనగిరి ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి న్యూస్)**

టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ బృందం యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించింది. ఈ బృందంలో డా. వీణా ధావన్, అడిషనల్ కమిషనర్, సెంట్రల్ టీబీ డివిజన్, మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, డా. రాజేశం, తెలంగాణ రాష్ట్ర టీబీ జాయింట్ డైరెక్టర్, డా. ఎం. మనోహర్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి పాల్గొన్నారు.యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బృందం సందర్శించింది. ఈ కార్యక్రమానికి గౌరవ ప్రభుత్వ విప్ & ఎమ్మెల్యే





బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బృంద సభ్యులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి క్షయవ్యాధి (టీబీ) బాధితులకు అందిస్తున్న చికిత్సలు, మందులు, పరీక్షల వివరాలను సమీక్షించారు. అలాగే టీబీ రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, క్షయవ్యాధి బాధితులు వైద్యులు సూచించిన విధంగా డాట్స్ చికిత్సను క్రమం తప్పకుండా పూర్తి చేయడం ఎంతో ముఖ్యమని సూచించారు. అనంతరం బృంద సభ్యులతో కలిసి క్షయవ్యాధి గ్రస్తులకు ఫుడ్ బాస్కెట్ కిట్లు (న్యూట్రిషన్ కిట్లు) అందజేశారు.తదుపరి కేంద్ర ప్రభుత్వ బృంద సభ్యులు కాచారం గ్రామంలో నిర్వహిస్తున్న టీబీ స్క్రీనింగ్ క్యాంపును సందర్శించారు. అక్కడ జరుగుతున్న మొబైల్ ఎక్స్-రే పరీక్షలు, స్క్రీనింగ్ విధానాన్ని పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వారికి అందుతున్న ఆరోగ్య సేవలు, చికిత్సలపై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం బృంద సభ్యులు గౌరవ అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ భాస్కర్ రావు, ఐఏఎస్ ను వారి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అందిస్తున్న వైద్య సేవలపై అడిషనల్ కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో క్షయవ్యాధి గ్రస్తులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో టీబీ నిర్మూలన దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర బృందం ప్రశంసించింది.ఈ కార్యక్రమంలో డా. సుమన్ కళ్యాణ్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ భువనగిరి, డా. వంశీకృష్ణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ మరియు టీబీ సిబ్బంది పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి

నార్కట్ పల్లి, ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి): నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామానికి చెందిన బొబ్బలి మల్లేష్ నూతనంగా ఏర్పాటు చేసిన హోల్సేల్ కూరగాయల షాప్ ను ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అమ్మనబోలు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జేఆర్ఎస్ ఫంక్షన్ హాల్ వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ఇటువంటి ప్రయత్నాలు ఎంతో అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసి అధ్యక్షుడు పున్న



కైలాష్ నేత, మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉశయ్య, నార్కట్పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, అమ్మనబోలు సర్పంచ్ సైదులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాండేషన్ డే

**ఆలేరు ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజిపేట గ్రామంలో గురువారం ఘనంగా గ్రాండేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీడుకోలు సమావేశం నిర్వహించి నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడుకోలు సమావేశం నిర్వహించి సంక్షిప్త భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి కుమారి, ఉపాధ్యాయులు భాస్కరాచారి, నరేష్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జ్యోతి రాజు, పిటి మధు, శ్రీనివాస్ కాంతారావు కృపాకర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు



## కోఆప్షన్ సభ్యునిగా మహమ్మద్ అలీ నామినేషన్

మోత్కూరు ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి): కోఆప్షన్ సభ్యునిగా మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ గురువారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా ఉన్న తనను కోఆప్షన్ పదవికి ఎంపిక చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కు విజ్ఞప్తి చేశారు. మైనార్టీ పేద ప్రజల సంక్షేమం కోసం తాను కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండి మజీద్, ఏం డి జమాలుద్దీన్, ఎండి. షాకీర్, కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న, ఎండి ఆజీ, మున్నీర్ తదితరులు ఉన్నారు.



# పోషణ్ పక్వాడా సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు

**భువనగిరి ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి న్యూస్)**

భువనగిరి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, భువనగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో మున్సిపల్ కార్యాలయంలో పోషణ్ పక్వాడా సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం, గ్రాడ్యుయేషన్ డే, సీమంతం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన





స్టాళ్లను జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వర్ రావు సందర్శించి, చిన్నారులు మరియు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న సేవల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీడీపీఓలు (సిడి పిఓలు) మరియు సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు, పోషకాహార కార్యక్రమాల అమలు, గర్భిణీలు మరియు బాలింతలకు అందిస్తున్న సేవలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరసింహరావు, మున్సిపల్ కమిషనర్ తంగెళ్లపల్లి శ్రీవాణి, రవి కుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, సీడీపీఓలు శైలజ, స్వరాజ్యం, సమీరా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, పాల్గొన్నారు.

# వేసవి దెబ్బకు ప్రాణాలు కోల్పోయిన నిరాశ్రయుడు

**కొండమల్లేపల్లి,ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి):**

పట్టణ కేంద్రంలోని నల్గొండ రోడ్డులో ఉన్న కల్వర్టు కింద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. నిత్యం భిక్షాటన చేసే మతిస్థిమితం లేని వ్యక్తి ఎండ తీవ్రత, సరైన ఆహారం లేకపోవడం వల్ల మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు ఎస్సై అజ్మీరా రమేష్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి వివరాలు తెలియరాలేదని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని కోరారు. సంప్రదించాల్సిన నెంబర్లు సీఐ నవీన్ కుమార్ 8712670157, ఎస్సై రమేష్ 8712670226.



# రైస్ మిల్లర్లు బియ్యం డెలివరీ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి : అదనపు కలెక్టర్ భాస్కరరావు

**భువనగిరి, ఏప్రిల్ 23:**

రైస్ మిల్లర్లు సీఎంఆర్ (సిఎంఆర్) బియ్యం డెలివరీ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సూచించారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చాంబర్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డితో కలిసి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సి ఐ) అధికారులు మరియు రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైస్ మిల్లుల్లో సీఎంఆర్ బియ్యం డెలివరీ విషయంలో చిన్న చిన్న కారణాల వల్ల బియ్యం రిజెక్షన్ అవుతున్నదని, దీనివల్ల మిల్లర్లు నష్టపోతున్నారని, బియ్యం సరఫరా చేయడానికి కూడా ముందుకు రావడం లేదనే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బియ్యం రిజెక్షన్ కావడానికి గల కారణాలపై ఎఫ్ సి ఐ అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. రైస్ మిల్లర్లు బియ్యం డెలివరీ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ తగు



జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో ఎఫ్సిఐ అధికారులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి, జిల్లా మేనేజర్ (పౌర సరఫరాలు) హరికృష్ణ, ఎఫ్ సిఐ అధికారులు మరియు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# విద్య ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది ! తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

**మోత్కూరు, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):**

విద్య ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. కస్తూరిబా పాఠశాలలో ఇంటర్లో ప్రతిభ కనబరిచిన మెరిట్ విద్యార్థులకు శివాని, జాహ్నవి ,సౌమ్యలకు గురువారం నగదు ప్రోత్సాహాలు అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యార్థులు చదువుకొని కన్న తల్లిదండ్రులకు సొంతూరుకు పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. కస్తూర్బా లో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారని, ఒక లక్ష్య సాధన తో



చదువుకోవాలన్నారు. విద్యా రంగంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం స్వప్న, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్, తాసిల్దార్ పి.జ్యోతి, ఎంపీడీవో డి బాలాజీ నాయక్, కౌన్సిలర్లు కార్పోతుల వెంకన్న, ఘనగాని శైలజ, ప్రమీల, అనురాధ, నాయకులు వంగాల సత్యనారాయణ, పైల సోమిరెడ్డి, అవిశెట్టి ఆవిలిమల్లు, జి లక్ష్మి నరసింహారెడ్డి, గుండగోని రామచంద్ర, బద్దం నాగార్జున్ రెడ్డి, మందుల సురేష్, మెంట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇల్లు కల నిజం చేస్తున్న ప్రభుత్వం: బాలు నాయక్

దేవరకొండ,ఏప్రిల్23,(ప్రజాజ్యోతి):

మండలంలోని రత్య తండాలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటిని ప్రారంభించారు. అనంతరం ఇంటి యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతి అర్హ కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని అన్నారు. ఇల్లు ప్రతి కుటుంబానికి ముఖ్య ఆస్తి అని, ఇలాంటి పథకాలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా కార్యక్రమం నిర్వహించాలి: సీఐ నవీన్ కుమార్

కొండమల్లేపల్లి,ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి):

పట్టణంలో ఏప్రిల్ 26 ఆదివారం సాయంత్రం నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమానికి సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్‌లను హిందూ సమ్మేళన సమితి సభ్యులు కరపత్రం అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు ఏరుకొండ రాము, బత్తుల పరమేష్, చనగోని శివ గౌడ్, దాచేపల్లి నరేందర్, నూతనగంటి ఈశ్వర్, గుమ్మడవెల్లి జనార్ధన్, మురళి, నీల విజయ్, తోటపల్లి కిరణ్, కృష్ణ, కూన బాను చందర్, ముత్యం, భవండ్ల సాయి, బోడా అశోక్, రాకేష్, గోపి, అంజన్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# టి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వంగాల వెంకన్న మాదిగ నియామకం

**తుంగతుర్తి, ఏప్రిల్ 23,(ప్రజా జ్యోతి):**

తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశానుసారం సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా వంగాల వెంకన్న మాదిగ ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ అన్నారు. తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఏర్పడిన రోజు నుండి మేడి పాపన్న మాదిగ నాయకత్వంలో పనిచేసిన వ్యక్తి వంగాల వెంకన్న మాదిగ అని సూచించారు. అంతేకాకుండా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అనేక సేవలు చేస్తూ ఉద్యమ స్ఫూర్తితో పనిచేసిన వ్యక్తి వంగాల వెంకన్న మాదిగ అంటూ లక్ష్మణ్ మాదిగ కొనియాడారు. ఈ సందర్భంగా వంగాల వెంకన్న మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ , పల్లేటి లక్ష్మణ్ మాదిగ లు ఇంత బాధ్యత అప్ప చెప్పినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. అంతేకాకుండా తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి విషయంలో నా వంతు పాత్ర కచ్చితంగా పోషిస్తానని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలు, మండలాలు తిరిగి కమిటీలు వేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తానని అన్నారు.జిల్లాలో మాదిగలకు ఎలాంటి అన్యాయం జరిగిన  ముందుండి జిల్లా



అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ తో సహకరిస్తానని అన్నారు. ప్రభుత్వ పథకాలు మాదిగలకు సక్రమంగా అందే విషయంలో తన వంతు గా ప్రజా ప్రతినిధులను కోరుతానని సూచించారు. అంతేకాకుండా రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మండల స్థాయి నాయకులతో పాటు కలిసిపోయి సక్రమంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ, సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి చింత సైదులు మాదిగ, తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పాల్వాయి సూరయ్య మాదిగ, జిల్లా నాయకులు మొండి కత్తి లింగయ్య మాదిగ, పాల్వాయి శ్రీనివాస్ మాదిగ ల తోపాటు తదితరులు ఉన్నారు.

# చిమిరియాల లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామంలో గురువారం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ఉప్పల రమేష్ గౌడ్ ప్రారంభించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకుంటే లాభాలు వస్తాయన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని పూజ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పాండు, సింగిల్ విండో సీఈవో బొడ్డుపల్లి శేఖర్, మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకుడు దోనూరు వీరారెడ్డి, వార్డు సభ్యులు, రైతులు కొల్లూరి శ్రీను, ఆరుట్ల రాజు, సుర్వి లావణ్య, మోగుదాల వసంత, ఏర్పుల వెంకటేష్, సురభి వెంకటేష్ గౌడ్, సుర్వి కిరణ్ గౌడ్, కేసాని కృష్ణయ్య, కేసరి రాజు, సొర్కంటి కృష్ణారెడ్డి, మోగుదాల యాదయ్య, సప్పిడి నర్సిరెడ్డి, మల్లేపల్లి దుర్గారెడ్డి, కొల్లూరు లింగయ్య, సుర్వి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



# రెండవ రోజు కొనసాగిన ఆర్టీసీ సమ్మె





## సంఘీభావం తెలిపిన పలు పార్టీలు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 23,( ప్రజాజ్యోతి ):**

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెలో భాగంగా రెండవ రోజు గురువారం మిర్యాలగూడ డిపోలో సమ్మె యదాతదంగా కొనసాగింది. ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది తమ నిరసన గళాలను వినిపించారు. డిపో ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. పలువురు నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన కోరికలను నెరవేర్చకుండా, కమిటీ పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ఆర్టీసీ పరిరక్షణ కోసమే తాము సమ్మెలోకి దిగాల్సి వచ్చింది అన్నారు. ఆర్టీసీ కార్మికులు చేస్తున్న నిరసనకు పలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలుపుతూ మద్దతు ప్రకటించారు.

సిపిఎం మద్దతు :- ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెకు సిపిఎం, సిఐటియు నాయకులు మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, ఆర్టీసీని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, భావాండ్ల పాండు, మల్లు గౌతమ్ రెడ్డి, రవి నాయక్, జగదీష్ చంద్ర, తదితరులు ఉన్నారు. బి ఆర్ ఎస్ :- కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు పలుకుతూ నిరసనలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పిన్నబోయిన శ్రీనివాస్, ఎండి షోయబ్, తదితరులు పాల్గొన్నారు. సిపిఐ జిల్లా నాయకుడు బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బంటు రాజేశ్వరి, సాలె జగన్, ఆంజనేయులు, సిహెచ్ రాములు, గువ్వల వెంకన్న తదితరులు మద్దతు తెలిపారు. టిడిపి జిల్లా నాయకుడు పోగుల సైదులు గౌడ్ ఆర్టీసీ సమ్మెకు మద్దతు తెలుపుతూ వారి న్యాయమైన కోరికలు ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు రాష్ట్రవ్యాప్తంగా మాల మహానాడు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డ్రైవర్లు కండక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి .. బిజెపి నాయకులు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 23,( ప్రజాజ్యోతి ):**

కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని బి జె వై ఎమ్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభి అన్నారు. గురువారం పట్టణంలోని విసిడం ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా అందిస్తున్న శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో యువత ఆర్థికంగా స్వావలంబన చెందాలనే దృక్పథంతో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పథకం ద్వారా గ్రామీణ, పట్టణ విద్యార్థిని విద్యార్థులకు విసీడమ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా 3 నెలల ఉచిత నర్సు, డేటా ఎంట్రీ, స్పోకెన్ ఇంగ్లీష్, స్కిల్ డెవలప్మెంట్ వంటి కోర్సులను హాస్టల్ సదుపాయంతో పట్టణంలోని సుధా బ్యాంకుపై గల శిక్షణ సంస్థలో నేర్పించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ వెలుగు ఇందిరా నాగరాజు, మాజీ కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యామ్,బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభి చేతుల మీదుగా విద్యార్థిని,విద్యార్థులకు ఈరోజు వెల్కమ్ కిట్లను అందించడం జరిగింది ఈ సందర్భంగా చిలుకూరి శ్యామ్ మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ  అంత్యోదయ పలాలను, నిరుద్యోగ యువతీ యువకులకు  ఉచిత శిక్షణ ద్వారా అందిస్తున్నారని అన్నారు. ఈ శిక్షణతో విద్యార్థులు  అభివృద్ధి చెంది వారి కుటుంబాలకు ఆసరాగా ఉండాలనే లక్ష్యంతో ఈ పథకాలను ప్రవేశపెట్టారని వీటిని అందరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు మేడి నవీన్, సంస్థ నిర్వాహకులు సైదా చారీ, రేణుక, వరుణ్, పూజ, సునీత, స్వర్ణలత, సుధా లు పాల్గొన్నారు.



# పట్టుదలకు మారుపేరు భగీరథ మహర్షి

## జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

## భవితరాలకు ఆ స్ఫూర్తిని అందించాల్సిన అవసరం ఉంది..

## సబ్బండ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేయడం ప్రభుత్వ లక్ష్యం

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సగర సంఘశీ తరఫున పని కల్పిస్తాము..

## జిల్లాలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు..




**నల్గొండ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

పట్టుదలకు మారుపేరు భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..భగీరథ మహర్షి కఠోర దీక్ష, పట్టుదలతో గంగను దివి నుండి భువికి తీసుకువచ్చి ప్రపంచాన్ని సస్యశ్యామలం చేసిన మహనీయుడని అన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, భవితరాలకు ఆ స్ఫూర్తిని అందించాల్సిన అవసరం ఉందన్నారు. సబ్బండ వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు చేరవేయడం ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ అన్నారు. పనిలో అవరోధాలు వచ్చినా వాటిని ధైర్యంగా ఎదుర్కొని కృషి చేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని భగీరథ మహర్షిని ఉదాహరణగా చెబుతారని అన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సగర సంఘశీ తరఫున పని కల్పిస్తామన్నారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. గృహజ్యోతి, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్, రేషన్ బియ్యం వంటి సంక్షేమ పథకాలు . సగరం సంగం లోఅర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చూస్తామన్నారు. అర్హులైన సగరులు పథకాల కోసం ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకోవాలని, జిల్లా స్థాయిలో పరిశీలించి, అర్హులకు ప్రయోజనాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నిర్మాణరంగంలో పనిచేస్తున్న సగరులు, కార్మికులు లేబర్ కార్యాలయంలో నమోదు చేసుకుంటే అనుకోని సంఘటనల సమయంలో సహాయం అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. సగరశీ సంఘం తరఫున భగీరథ మహర్షి జయంతి సందర్భంగా జిల్లా సగరం సంఘం ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాగర సంగం నాయకులు మాట్లాడుతూ భగీరథ మహర్షి చేసిన సేవలు కొనియడారు. అర్హుల జాబితా అందిస్తే వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు సగర,బీసీ వెల్ఫేర్ అధికారి సంజీవయ్య, సగరం సంగం అధ్యక్షులు రవికుమార్ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లెట్ల మారయ్య సగర, జిల్లా కార్యదర్శి కరుణాకర్ సగర, తదితరులు మాట్లాడారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి , గృహ నిర్మాణ శాఖ టిడిపి రాజ్ కుమార్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, జిల్లా సాగర సంగం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# కాళేశ్వరం తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు: టీవీఎన్ రెడ్డి



**దేవరకొండ, ఏప్రిల్ 23, (ప్రజా జ్యోతి):**

కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి చెంపపెట్టులాంటిదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు టీవీన్ రెడ్డి పేర్కొన్నారు. దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాళేశ్వరం ప్రాజెక్టులో ఎటువంటి అవినీతి జరగలేదని, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్), మాజీ మంత్రి హరీష్ రావుపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేసిందన్నారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న లక్ష కోట్ల అవినీతి ఆరోపణలు పూర్తిగా ఖండించబడ్డాయని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తం వ్యయం సుమారు రూ.94 వేల కోట్లు మాత్రమేనని, లక్ష కోట్ల అవినీతి జరిగిందని ప్రచారం చేయడం కాంగ్రెస్ నాయకుల అజ్ఞానానికి నిదర్శనమన్నారు. ఈ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 సబ్‌స్టేషన్‌లు, రిజర్వాయర్లు, వందల కిలోమీటర్ల సొరంగాలు, వేల కిలోమీటర్ల కాలువలు నిర్మించారని గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఎస్ఆర్ఎస్పీ పునరుజీవం (రివర్స్ పంపింగ్) కీలకమని, ఇదే లేకపోతే వరద కాలువలకు నీరు రాదని తెలిపారు. మేడిగడ్డ వద్ద 84 పిల్లర్లలో కేవలం రెండు మాత్రమే దెబ్బతిన్నప్పటికీ వాటిని మరమ్మతు చేయకుండా రాజకీయ లబ్ధి కోసం ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు.ఘోష్ కమిషన్ నివేదికను కోర్టు తిరస్కరించడంతో కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టమైందన్నారు. ఈ తీర్పును తెలంగాణ రైతాంగ విజయంగా స్వాగతిస్తున్నామని తెలిపారు.

# రెండో రోజూ కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె.. ప్రయాణికుల అవస్థలు..

**హైదరాబాద్:**

తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె రెండో రోజూ కొనసాగుతోంది. తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు విఫలమవడంతో నేటి నుంచి మహా ధర్నాకు ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ పిలుపునిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించబోమని తేల్చి చెప్పింది. సకల జనుల సమ్మె తరహాలో నేటి నుంచి పోరుబాట పట్టాలని కార్మికులకు సూచించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా రెండో రోజు అన్ని డిపోలు, యూనిట్లు, వర్క్‌షాపుల్లో ఆందోళనలకు పిలుపునిచ్చింది.ఆర్టీసీ జేఏసీ పిలుపుతో ఈ రోజు కూడా బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. డిపోల వద్ద కార్మికులు తమ నిరసనలు తెలుపుతున్నారు. ప్రభుత్వం చర్చల పేరుతో తమను తప్పుదారి పట్టిస్తోందని కార్మికులు మండిపడుతున్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 30 శాతం తగ్గకుండా 2021 వేతన సవరణ అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. హైదరాబాద్‌లో ప్రైవేట్ ఎలక్ట్రిక్ బస్సులను రద్దు చేయాలని కోరుతున్నారు. సమస్యలు తీరే వరకు వెనకడుగు వేయబోమని తేల్చి చెబుతున్నారు.ఎన్నికల వేళ కాంగ్రెస్ తమకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని టీజీఎస్ ఆర్టీసీ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

# బడులకు టాటా... ఇంటికి బాట.

## నేటి నుంచి విద్యార్థులకు వేసవి సెలవులు..

## సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు..

## తిరిగి జూన్ 12న పున ప్రారంభం కానున్న పాఠశాలలు...

**నల్లగొండ టౌన్ ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):**

పాఠశాలలకు వేసవి సెలవుల సందడి మొదలైంది. ఏప్రిల్ నెల చివరి నాటికి వార్షిక పరీక్షలు పూర్తి చేసుకున్న విద్యార్థులు, పుస్తకాలకు విరామం ఇచ్చి, వినోదం కోసం సిద్ధమయ్యారు. సుదీర్ఘ వేసవి సెలవుల తర్వాత పాఠశాలలు తిరిగి తెరుచుకునే వరకు విద్యార్థులకు ఇది ఆటవిడుపు సమయం ఆసన్నమైంది. నేటి నుంచి ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలన్నింటికీ జిల్లా విద్యాశాఖ వేసవి సెలవులు ప్రకటించింది. దీంతో విద్యార్థులు బడులకు టాటా



జెప్పి ఇంటి బాట పట్టారు. తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలన్నింటికీ వర్తిస్తాయని విద్యాశాఖ స్పష్టం చేసింది. ప్రస్తుత విద్యా సంవత్సరం అధికారికంగా ముగియనుండగా, విద్యార్థులకు దీర్ఘకాలిక విరామం లభించనుంది. వేసవి సెలవుల అనంతరం జూన్ 12వ తేదీన పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు స్పష్టమైన అకాడెమిక్ షెడ్యూల్ను విడుదల చేశారు.దాదాపు 45 నుంచి50 రోజుల పాటు విద్యార్థులు సెలవులను ఆస్వాదించే అవకాశం ఉంది. జూన్ రెండో వారంలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందని ఉపాధ్యాయులు తెలిపారు.సెలవుల సమయంలో పాఠశాల ఆస్తులు బెంచీలు, ఫ్యాన్లు, కంప్యూటర్లు కాపాడుకోవడంపై విద్యాశాఖ దృష్టి సారించింది. ప్రహరీలు లేని స్కూళ్లలో ఆకతాయిల నుండి రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సుమారు 50 రోజుల సెలవుల లో విద్యార్థులు కేవలం ఫోన్లకు, టీవీలకు పరిమితం కాకుండా, కొత్త నైపుణ్యాలను నేర్చుకునేందుకు ఉపయోగించుకోవాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు.కంప్యూటర్ కోర్సులు, పెయింటింగ్, డ్యాన్స్, సంగీతం వంటి కళలను అభ్యసించాలని అదేవిధంగా కథల పుస్తకాలు, సాధారణ జ్ఞానాన్ని పెంచే పుస్తకాలను చదవడం ద్వారా సృజనాత్మకతను పెంచుకోవచ్చు విద్యార్థులకు చెబుతున్నారు. బంధుమిత్రుల ఇళ్లకు వెళ్లడం ద్వారా బంధాలను బలోపేతం



చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎండ తక్కువగా ఉండే ఉదయం లేదా సాయంత్రం వేళల్లో ఆటలు ఆడుకోవా లని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకొవాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. తల్లిదండ్రులు తమపిల్లలను ఎండలో ఎక్కువగా తిరగకుండా చూసుకోవాలని అదేవిధంగావేసవి సెలవుల్లో బడి భవనాలపై నిఘా ఉంచాల్సిన బాధ్యత స్థానిక ప్రజలపై కూడా ఉందని పేర్కొంటున్నారు.మొత్తంగా విద్యార్థులు పరీక్షల ఒత్తిడి నుండి బయటపడి, వేసవి సెలవుల్లో కొత్త ఉత్తేజాన్ని పొంది, వచ్చే విద్యాసంవత్సరానికి సిద్ధమయ్యే సమయం.

### సెలవులలో విద్యార్థులు జాగ్రత్తగాఉండాలీ

### ప్రధాన ఉపాధ్యాయుడు టీ. రామలింగయ్య..



సెలవుల సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని తల్లిదండ్రులు తమ పిల్లలను బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధాన ఉపాధ్యాయుడు తెల్గమళ్ల రామలింగయ్య విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థులు ఈత కోసమని చెరువులు, బావులు, కాలువల వద్ద కు వెళ్లేందుకు ప్రయత్నిస్తారని అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో బయటకు వెళ్ళకుండా చూడాలని అన్నారు. ఈ వేసవి సెలవుల్లో విద్యార్థులు కంప్యూటర్ కోర్సులు, పెయింటింగ్, డ్యాన్స్, సంగీతం వంటి కళలను అభ్యసించడంతో పాటు గ్రంథాలయాలకు వెళ్లి కథల పుస్తకాలు జ్ఞానాన్ని పెంచే పుస్తకాలను చదువుకోవాలని సూచించారు.

# విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి

**భువనగిరి, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి 23):**

రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి గురువారం ఆలేరు లోని టీజీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జే సి/గర్ల్స్ హాస్టల్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా హాస్టల్‌లో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, సెలవుల సమయంలో తల్లిదండ్రులు వచ్చి విద్యార్థులను ఇంటికి తీసుకెళ్తున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.హాస్టల్‌లో ఉన్న విద్యార్థులతో కలిసి అదనపు కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందిస్తున్నారా, భోజన నాణ్యత ఎలా ఉంది, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్నాక్స్‌గా ఏమేమి ఇస్తున్నారో కూడా తెలుసుకున్నారు.విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం విద్యార్థులకు అదనపు కలెక్టర్ టీ-షర్టు అందజేశారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ అధికారి, హాస్టల్ స్పెషల్ అధికారి రోజారాణి, ప్రిన్సిపల్ వెంకటమ్మ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# రైతు సంక్షేమం కోసం నిరంతర కృషి..!

## చివరి ఎకరాకు సాగు నీరు అందించేందుకే ఎత్తిపోతల పథకాలు

## దున్నపోతుల గండి లిఫ్ట్ నిర్ణీత సమయానికి పూర్తి చేయాలి

## - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 23,( ప్రజాజ్యోతి ):**

రైతు సంక్షేమం కోసమే ప్రభుత్వం,తాను కృషి చేస్తున్నామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) అన్నారు. గురువారం అడవిదేవులపల్లి మండలంలో నిర్మిస్తున్న దున్నపోతుల గండి ఎత్తిపోతల పథకం పనులను నీటిపారుదల శాఖ అధికారులు సి ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఇ మల్లికార్జున్, ఈ ఈ కేశవ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాంట్రాక్టర్లు అధికారులను పనుల పురోగతిపై వివరాలడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత సమయానికి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. రైతుల సాగునీటి





కష్టాలను తీర్చేందుకు ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమని, అధికారులు సిబ్బంది నిర్విరామంగా కృషిచేసి పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే సుమారు 25 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాగులోకి వచ్చి రైతులకు మేలు జరుగుతుందన్నారు. టేలాండ్ భూములకు చివరి ఎకరాకు సాగునీరు అందించేందుకు నియోజకవర్గంలో లిఫ్ట్ పథకాలు అందుబాటులోకి వస్తున్నాయని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, సాగునీటి రంగానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు పోతుందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం తాను కృషి చేస్తానని అన్నారు. ఈ అభివృద్ధిలో రైతులు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలు నాయక్, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోషణ పక్వడ- పోషణ పక్షం



**పాలకవీడు, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి ):**

పోషణ పక్వాడ పోషణ పక్షంలో భాగంగా సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం గుడుగుండ్ల పాలెం రైతు వేదిక నందు మండల పరిధిలోని వివిధ గ్రామాల అంగన్వాడి సెంటర్స్ తో కలిసి గురువారం సదస్సును ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమాన్ని డి డబ్లు ఓ ఐసిడిఎస్, హుజూర్నగర్ ప్రాజెక్టు వారు నిర్వహించిన ఈ పోషణ పక్షంలో సిడిపిఓ సూపర్వైజర్ సీమా తశ్రీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సులో చిన్నారులలో పోషణ వారికి మెరుగైన ప్రీస్కూల్ ఆటపాటలతో నిర్వహించి టిఎల్ఎం మెటీరియల్, తల్లిదండ్రులు చిన్నారులకు సెల్ ఫోను ను సాధ్యమైనంత దూరంగా ఉంచాలని, బరువులు వారి బరువులు యొక్క ప్రమాణిత నిర్దేశం గర్భిణీలకు మెరుగైన సమతుల్య ఆహారం ఇవ్వటం ఐసిడిఎస్ యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్లుఓ నరసింహ, సిడిపిఓ శ్రీ లిఖిత పోషణ కోఆర్డినేటర్ రాజేష్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సీమ తశ్రీన్ గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ ,మండల సమైక్య రాధిక ఏపీఎం రామలక్ష్మి ఎల్ఎంపిహెచ్ విద్య ఏఎన్ఎం రాంబాయి మండల పరిధిలోని వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోషకాహారంతోనే పిల్లల ఎదుగుదల - తహశీల్దార్ రామకృష్ణారెడ్డి

చింతలపాలెం, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) : ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలను సక్రమంగా వినియోగించుకోవాలని తహశీల్దార్ రామకృష్ణారెడ్డి అన్నారు. పోషణ పక్షం ముగింపు కార్యక్రమాల సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పోషకాహార ప్రాముఖ్యత, పోషకాహార లోపం వల్ల తలెత్తే సమస్యలపై క్షేత్ర స్థాయిలో చేపట్టిన కార్యక్రమాలను మండల అధికారుల సమక్షంలో వివరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పోషకాహారం కీలకమని, ప్రతి కుటుంబం ఈ విషయాన్ని గ్రహించి పిల్లల ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం చిన్నారుల కోసం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించగా, అంగన్వాడీలలో ప్రీ-స్కూల్ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. తద్వారా వారిని పాఠశాల విద్యకు సన్నద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో



వి.వి. రామచందర్ రావు, తహసీల్దార్, ఎంపీవో భూపాల్ రెడ్డి, చింతలపాలెం సర్పంచ్ రామకోటిరెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు సరిత, వీణ, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎమ్‌లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు

### - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### ఎమ్మెల్యే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):**





ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో 48 గంటల్లోపే నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన



లక్ష్యమని పేర్కొన్నారు. మండలంలో జలల్‌పూర్--పోచంపల్లి, రేవనపల్లి, శివారెడ్డి గూడెం, అలీనగర్, జూలూరు గ్రామాల్లో పిఏసిఎస్, ఐకేపీ, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ఆయన విమర్శలు చేశారు. లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టో లోపాలు వెలుగులోకి వస్తున్నప్పటికీ, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రజల డబ్బుతో నిర్మించిన ప్రాజెక్టుల విషయంలో బాధ్యతగా వ్యవహరించలేదని విమర్శించారు. గత ప్రభుత్వ తప్పిదాల భారాన్ని ప్రజలు మోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం శివారెడ్డి గూడెం గ్రామంలో ఉప్పునూతల వెంకటేష్--మాధవి దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ పథకాలు పేదల స్వప్నాలను సాకారం చేస్తున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేఖ--బాబురావు, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ, గ్రామాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పిఏసిఎస్, ఐకేపీ, మెప్మా ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్గొండ పట్టణంలో వ్యక్తి అదృశ్యం..

**ఆచూకీ తెలిస్తే వెంటనే పోలీసులు కు సమాచారం ఇవ్వాలి..**

**వన్ టౌన్ సి ఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి**

**నల్గొండ టౌన్ ఏప్రిల్ 23**

(ప్రజా జ్యోతి): నల్గొండ పట్టణం మాన్యం చెల్క ప్రాంతానికి చెందిన షేక్ ఫిరోజ్ (33) అనే వ్యక్తి కనిపించకుండా పోయాడని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మన్యం చెల్కకు చెందిన షేక్ ఫిరోజ్ గతేడాది రాత్రి సమయంలో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయారు. అప్పటి నుండి కుటుంబ సభ్యులు అన్ని చోట్లా వెతికినప్పటికీ అతని ఆచూకీ లభ్యం కాలేదు.?అప్పుల బాధ తట్టుకోలేక అతను ఇంటి నుండి వెళ్లిపోయి ఉంటాడని కుటుంబ



సభ్యులు అనుమానిస్తున్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉండాల్సిన కొడుకు కనిపించకపోవడంతో తండ్రి షేక్ ఫరీద్, తల్లి మరియు భార్య పిల్లలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.ఈ వ్యక్తి ఎక్కడైనా కనిపిస్తే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఈ ఫోన్ నెంబ: 8712670141,9490417506, సమాచారం అందించాలిని కొరారు.

## బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించాలి

పెన్ పహాడ్ మండలం ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని ఆనంతారం గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో 14 మరియు 15 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ తప్పనిసరిగా వెయ్యాలని మండల వైద్యాధికారి తెలిపారు. ధారావత్ రాజేష్ ఆదేశానుసారం హెచ్ పి వి టీకాలను హై స్కూల్ హెడ్మాస్టర్ ఎర్రం శెట్టి రవిబాబు ఆధ్వర్యంలో ఏఎన్ఎం గీత టీకాలను బాలికలకు వేయటం జరిగినది.ఆమె మాట్లాడుతూ చాలామంది మహిళలు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ బారిన పడుతున్నారని మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ తో పాటు మరికొన్ని రకాల క్యాన్సర్లను నివారించడంలో ఎంతో అద్భుతంగా పనిచేస్తుందని ఆమె అన్నారు బాలికల ఆరోగ్యం కోసం తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని కోరారు 15 మంది బాలికలకు వ్యాక్సినేషన్ వేసినట్లు ఆమె తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం దుర్గమ్మ ఆశ వర్కర్లు మామిడి లక్ష్మి మామిడి సబితా షేక్ జాంగిర్ బేగం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు



# ఎండలు మండుతున్నాయి.. తగు జాగ్రత్తలు పాటిస్తూ ఉపాధి పనులు చేపట్టండి

## కూలీలకు టెంట్లు, ఫస్ట్ సైడ్ కిట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచండి

## – డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి

**దామరచర్ల, ఏప్రిల్ 23,( ప్రజాజ్యోతి ):**

మండుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు పాటిస్తూ ఉపాధి హామీ పనులు చేపట్టాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పిడి శేఖర్ రెడ్డి కోరారు. గురువారం దామరచర్ల మండలం లోని తాళ్లవీరప్పగూడెం, కొండ్రపోలు, దామరచర్ల గ్రామపంచాయతీలలో సందర్శించి ఉపాధి పనులను పరిశీలించారు. ఆయా గ్రామాలలో ఉపాధి హామీ పనులు జరిగే చోటికి వెళ్లి కూలీలతో మాట్లాడి సౌకర్యాలు పనులపై ఆరా తీశారు . అనంతరం ఆయా గ్రామాలలోని నర్సరీ పనులను, ధాన్యం కొనుగోలు కేంద్రం ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు ఎండాకాలం నందు మంచినీళ్లు వసతి, టెంట్లు ఏర్పాటు ను మరియు ఫస్ట్ ఎయిడ్ కిట్ ను ఏర్పాటు చేయాలని,ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూలీలకు అందుబాటులో ఉంచవలెనని ఎంపీడీవో అలివేలు మంగమ్మ , ఏపీఓ నాగేశ్వరరావు లను ఆదేశించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నర్సరీ పనులు మంచిగా జరుగునట్లు



చూసుకోవాలన్నారు. ఎండాకాలం నందు ఉదయం 6 గంటలకు ఉపాధి పనులకు వచ్చి 11 గంటల వరకు పూర్తి చేసుకోని వెళ్ళవలెను అని కోరారు . ప్రతి గ్రామ పంచాయతీలోని అందరు కూలీలు ఉపాధి హామీ పనులను ఎక్కువ మొత్తంలోఉపయె



ాగించుకుని ఈ ఎండాకాలంలో ఉపాధి హామీ సంబంధించిన డబ్బులు ఎక్కువ మొత్తంలో లబ్ధి పొందాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఏపీఎం కృష్ణమూర్తి ,ఆయా గ్రామ సర్పంచ్ లు పోకల వెంకటేశ్వర్లు, పగిడి రామలింగయ్య, బంటు రేణుక సిరి , ఈసీ శంకర్ ,టి ఏ సైదా, ఆయా గ్రామపంచాయతీ ల కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# వై టి పి ఎస్ లో ఉద్యోగం ఇప్పిస్తానంటూ... 4.75 లక్షలు కాజేశాడు...!

## లబోదిబోమంటున్న బాధిత మహిళ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 23,( ప్రజాజ్యోతి ):**

యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో ఏ ఈ పోస్ట్ ఇప్పిస్తానంటూ..





మాయమాటలతో మభ్యపెట్టి తన వద్ద 4.75 లక్షల రూపాయలు కాజేసాడని, అడిగితే మాయమాటలతో మభ్యపెడుతున్నాడు అంటూ బాధిత మహిళ చక్రహరి వకుళాదేవి గురువారం మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్ లో విలేకరుల ఎదుట తన గోడు వెళ్ళబోసుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ పరిధిలోని రామ్ నగర్ బంధం కు చెందిన మిడసనమెట్ల రవి అనేవ్యక్తి, తాను పద్మ ప్రియ ఆటో ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్నప్పుడు పరిచయం ఏర్పడిందన్నారు. అనంతరం రవి సంస్థ నుంచి బయటికి వెళ్లి పత్రికా విలేకరిగా పనిచేస్తున్నాడన్నారు. తనతో ఉన్న పరిచయాన్ని అడ్డుపెట్టుకొని యాదాద్రి పవర్ ప్లాంట్ లో విలేకరి కోటాలో తనకు నాలుగు ఉద్యోగాలు పూర్తి చేసుకునే అవకాశం ఉందని, నీ కుమారుడు బీటెక్ పూర్తి చేశాడు కాబట్టి ఏ ఈ పోస్ట్ ఇప్పిస్తానంటూ నమ్మబలికి 4.75 లక్షల రూపాయల నగదు రూపంలో తీసుకున్నాడని ఆరోపించింది. కొద్దిరోజుల తర్వాత జాబు విషయమై ప్రశ్నించగా తొందర పడితే వచ్చే పోస్టులు కావని, జీవో కాపీలు సిద్ధమవుతున్నాయని, రిజిస్టర్ పోస్టులో మీ ఇంటికి వస్తాయని మాయమాటలతో నమ్మ పలుకుతూ వచ్చాడని తెలిపారు. నెలలు గడిచినా ఉద్యోగం రాకపోవడంతో గట్టిగా నిలదీయడంతో బెదిరింపులకు పాల్పడుతున్నాడని, మాయమాటలతో మభ్యపెడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.తాము మోసపోయామని గ్రహించి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో రవి పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమలాగే మరికొందరిని ఉద్యోగం ఇప్పిస్తానంటూ మాయమాటలతో మభ్యపెట్టి లక్షలు దండుకున్నాడు అని ఆరోపించారు. ఈ అక్రమ వ్యవహారంపై పోలీసులు లోతుగా విచారణ జరిపి, ఈ అక్రమంలో అతనితోపాటు ఎవరెవరి పాత్ర ఉందనే విషయం వెలుగులోకి తీసుకువచ్చి కఠినంగా శిక్షించాలని కోరారు. తమలాగా ఉద్యోగాల పేరుతో మాయమాటలు చెప్పే వారిని నమ్మి మోసపోయి డబ్బులు పోగొట్టుకోవద్దని కోరారు. పోలీసులు తమకు న్యాయం చేయాలని కోరారు.

# కుమ్మరి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కుందనపల్లి బాలకృష్ణ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 23,( ప్రజాజ్యోతి ):**

కుమ్మరి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన కుందనపల్లి బాలకృష్ణ ను నియమిస్తూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం నియామక పత్రం అందిజేశారు. గురువారం జరిగిన సమావేశంలో జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి, కో కన్వీనర్ గంగాధరి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నియామక పత్రం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాలలో కమిటీలు కలిగిన ఏకైక సంఘం టి ఆర్ కె ఎస్ అని అన్నారు. జిల్లాలో కూడా నియోజకవర్గ మండల కమిటీలు పూర్తయినవని అన్నారు. పదవి ఇచ్చి తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కుమ్మరి సంఘం సంక్షేమం కోసం, కుమ్మరుల హక్కుల కోసం పోరాడుతానని అన్నారు. వేసవికాలంలో మట్టికుండలను వాడి పర్యావరణాన్ని కాపాడటంతో పాటు, కుమ్మరులకు ఉపాధి కల్పించాలని బాలకృష్ణ కోరారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ఘనంగా సత్కరించి అభినందించారు.



# విద్యార్థుల ప్రతిభను అభినందించిన ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు

**నాగార్జునసాగర్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి**

పైలాన్ కాలనీలోని ప్రభుత్వ మోడల్ హైస్కూల్లో గురువారము విద్యా సంవత్సరం చివరి రోజు సందర్భంగా వార్షిక వీడ్కోలు మరియు తల్లిదండ్రులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ మోడల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శేషు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభి వృద్ధికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని



తెలిపారు.ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు అన్నారు ఇష్టపడి చదివినప్పుడే ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించగలుగు తారని అన్నారు.తల్లిదండ్రులు సైతం పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, బోధనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల బలంతోనే బిఆర్ఎస్ పార్టీ దృఢంగా ఉంది పిల్లుట్ల రఘు



మఠంపల్లి ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,స్నేహశీలి,యువ నాయకుడు, పిల్లుట్ల రఘు మఠంపల్లి మండల కేంద్రంలో ర్యాలీగా వెళ్లి శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆశీస్సులు అందుకొని అనంతరం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య అధ్యక్షతన జరిగిన మఠంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా యువ నేత పిల్లుట్ల రఘు మాట్లాడుతూ ఈనెల 26న మాజీ మంత్రివర్యులు కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో నేను చేరడం జరుగుతుందని, ఇట్టి చేరిక కార్యక్రమానికి మఠంపల్లి మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఓజో ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు భారీ ఎత్తున తరలి వెళ్లి పాల్గొనవలసిందిగా కోరారు.తెలంగాణ రాష్ట్రం గత పదేళ్లుగా కేసీఆర్ చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ఎంతో అభివృద్ధి చెందిందని, అట్టి తెలంగాణని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 10 ఏళ్లు వెనక్కి తీసుకు వెళ్లిందని తెలియజేశారు.బిఆర్ఎస్ పార్టీ ఉద్యమంలోనూ, ప్రభుత్వంలోనూ, ఇటు ప్రతిపక్షంగాను కీలక పాత్ర పోషించి తెలంగాణ అభివృద్ధికి తోడ్పడుతుందని, అట్టి పార్టీని కార్యకర్తలే ముందుండి నడిపిస్తూ పార్టీని దృఢంగా తయారు చేశారని కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీ బలమని ఈ సందర్భంగా తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలాహలం కృష్ణంరాజు, పలు గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, కమిటీల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి ఒడిలో విషాదం,జలసాధన సమితి 'దుశర్ల' పై గొర్ల కాపర్ల దాడి......



మోతె ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి ):

సూర్యా పేట జిల్లా మోతె మండలం, రాఘవాపురం పర్యావరణ ప్రేమికులకు, జల ఉద్యమకారులకు ఇది నిజంగా దిగ్భ్రాంతికరమైన వార్త ఎడారి లా మారుతున్న భూమిని తన శ్రమతో పచ్చని అడవిగా మార్చిన జలసాధన సమితి వ్యవస్థాపకుడు దుశర్ల సత్యనారాయణపై స్థానిక గొర్లకాపర్లు దాడికి పాల్పడ్డారు. రాఘవాపురం గ్రామంలో ఏకంగా 70 ఎకరాల బంజరు భూ మిని తన సొంత ఖర్చుతో, అకుంఠిత దీక్షతో దట్టమైన అడవిగా మార్చిన సత్య నారాయణ, దశాబ్దాలుగా పశుపక్షాదులకు, మూగజీవాలకు ఆ కొండంత అండగా నిలిచిన వి షయం తెలిసిందే.ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిన ఆయనపై, అదే ప్రాంతానికి చెందిన గొర్ల కాపర్లు ఒక్కసారిగా దాడికి దిగారు. ఈ అకస్మాత్తు దాడిలో సత్యనారాయణ తీవ్రం గా గాయపడ్డారు.దాడి జరిగిన వెంటనే ఆయనను స్థానికులు హుటాహుటిన సమీపం లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ ఆ యనకు వైద్యులు చికిత్స అందిస్తు న్నారు. ప్రకృతిని నమ్ముకుని, వంద ల ఎకరాల అటవీ సంపద ను కాపాడుతున్న వ్యక్తిపై జరిగిన ఈ దాడి పట్ల స్థానికంగా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. దాడికి గల అసలు కారణాలపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# శాంతి చర్చల విషయంలో ఒత్తిడి లేదు..

## మా దృష్టి దాని పైనే: డొనాల్డ్ ట్రంప్

హైద్రాబాద్

ఇరాన్‌తో శాంతి చర్చల గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతి చర్చలను త్వరగా



పున:ప్రారంభించాలనే ఒత్తిడి తనపై లేదన్నారు. ఇరాన్‌తో కచ్చితంగా, త్వరగా ఒప్పందం చేసుకోవాలనే ఒత్తిడి తనపై లేదని ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ వెల్లడించారు. ఇరాన్‌తో శాంతి చర్చల విషయంలో త్వరపడటం కంటే సరైన ఒప్పందం కుదుర్చుకోవడం ముఖ్యమని ట్రంప్ స్పష్టం చేశారు. 'మేము తీసుకునే నిర్ణయం గత ఒప్పందాల కంటే మెరుగ్గా ఉండాలి' అని పేర్కొన్నారు. మధ్యంతర ఎన్నికల నేపథ్యంలో ఈ ఘర్షణలను తాను త్వరగా ముగించాలనుకుంటున్నానని వస్తున్న వార్తలు నిజం కాదన్నారు. అమెరికా ప్రజల భవిష్యత్తు కోసం ఓ మంచి ఒప్పందం కుదుర్చుకోవడం పైనే తమ ప్రభుత్వం పూర్తిగా దృష్టి సారించిందన్నారు. హోర్ముజ్ జలసంధిలో బుధవారం జరిగిన కాల్పుల ఘటన గురించి కూడా ట్రంప్ మాట్లాడారు. బుధవారం ఇరాన్ స్వాధీనం చేసుకున్న నౌకలు అమెరికావి కావన్నారు. హోర్ముజ్ జలసంధిలో పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తు న్నట్టు తెలిపారు. అమెరికా అమలు చేస్తున్న నౌకా దిగ్బంధనం వల్ల ఇరాన్‌కు తీవ్ర నష్టం వాటిల్లుతోందని, బాంబుల దాడి కంటే దీని గురించే ఆ దేశ నాయకులు ఎక్కువ ఆందోళన చెందుతున్నారని ట్రంప్ పేర్కొన్నారు. నౌకా ది గ్బంధనం వల్ల ఇరాన్ చమురు బావులు శాశ్వతంగా మూత పడాల్సిన పరిస్థితి తలెత్తిందన్నారు.

# టెహ్రాన్ రెవల్యూషన్ స్క్వేర్ వద్ద భారీ క్షిపణులను ప్రదర్శించిన ఇరాన్

ఇంటర్నెట్ డెస్క్, వ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాల్పుల విరమణను నిరవధికంగా పొడిగిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, ఇరాన్ తన సైనిక బలాన్ని చాటుతూ టెహ్రాన్‌లోని రెవల్యూషన్ స్క్వేర్ వద్ద భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ ప్రదర్శనలో సుమారు 2,000 కిలోమీటర్ల పరిధి కలిగిన లాంగ్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణులను ప్రదర్శించారు.ప్రదర్శనలో ప్రధానంగా 'ఖదర్' అనే అత్యాధునిక బాలిస్టిక్ క్షిపణిని భారీ జనసమూహం మధ్య రోడ్డుపై ర్యాలీగా తీసుకెళ్లారు. ఇది పాత 'షహాబ్–3'ా' క్షిపణికి లేటెస్ట్ వెర్షన్. ఈ భారీ క్షిపణి ద్రవ, ఘన ఇంధన చోదక వ్యవస్థలను కలిగి, క్లస్టర్ బాంబులను ప్రయోగించగల సామర్థ్యం కలిగి ఉంది. ఈ సందర్భంగా పెద్దఎత్తున ఇరానియన్లు దేశ జాతీయ పతాకాలు చేతబట్టి రోడ్ల మీద హర్షధ్వానాలు చేశారు.ఇదిలాఉండగా, ఇరాన్ వైమానిక దళం, నౌకాదళం పూర్తిగా నిర్వీర్యమయ్యాయని అమెరికా గతంలో పేర్కొన్నప్పటికీ, తాజా నివేదికలు భిన్నంగా ఉన్నాయి. ఇరాన్ వద్ద ఇంకా వేల సంఖ్యలో క్షిపణులు, 'కామికాజ్' డ్రోన్లు క్షేమంగా ఉన్నాయని అమెరికా నిఘా సంస్థ అంచనా వేసింది.అమెరికా, ఇజ్రాయెల్ బలగాలు ఐదు వారాలకు పైగా దాడులు జరిపినప్పటికీ, ఇరాన్ తన క్షిపణి లాంచర్లలో సగానికి పైగా సురక్షితంగా ఉంచుకోగలిగిందని సీఎన్ఎన్ పరిశోధనలో తేలింది. క్లుప్తంగా చెప్పాలంటే, కాల్పుల విరమణ అమలులో ఉన్నప్పటికీ, తన ఆయుధ సంపత్తి ఏమాత్రం తగ్గలేదని ఇరాన్ ఈ ర్యాలీ ద్వారా ప్రపంచానికి చాటిచెప్పింది.

# నెతన్యాహు ప్లాన్‌ను వాళ్లు తిరస్కరించారు.. ట్రంప్ అంగీకరించారు: విదేశాంగ మాజీ కార్యదర్శి

ఇంటర్నెట్ డెస్క్

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య శత్రుత్వం దశాబ్దాలుగా ఉంది. అమెరికా సహాయంతో ఇరాన్‌పై దాడి చేయాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఎప్పట్నుంచో ప్లాన్ చేస్తున్నారని అగ్రరాజ్య విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి జాన్ కెర్రీ వెల్లడించారు. ఇరాన్‌పై యుద్ధం చేయాలనే ప్రతిపాదనను నెతన్యాహు ఇంతకు ముందు కూడా అమెరికా అధ్యక్షుల ముందు పలుసార్లు పెట్టారని జాన్ కెర్రీ వెల్లడించారు. అయితే ఈ ప్రతిపాదనను అమెరికా మాజీ అధ్యక్షులు ఒబామా, బుష్, బైడెన్ తిరస్కరించారని తెలిపారు జాన్ కెర్రీ ఒక టెలివిజన్ కార్యక్రమంలో మాట్లాడుతూ.. 'ఒబామా వద్దన్నారు. బుష్ వద్దన్నారు. అధ్యక్షుడు బైడెన్ వద్దన్నారు. నేను కూడా ఆ సంభాషణలలో భాగమయ్యాను' అని చెప్పారు. నెతన్యాహు చాలా కాలంగా ఇరాన్‌పై దాడి చేయాలని అమెరికాను ఒత్తిడి చేస్తున్నారని కెర్రీ చెప్పారు. కానీ గత అధ్యక్షులు దౌత్యపరమైన పరిష్కారాలపైనే ఎక్కువగా దృష్టి పెట్టారని తెలిపారు. ట్రంప్ మాత్రం నెతన్యాహు మాటలు విని యుద్ధానికి దిగారని అన్నారు.వియత్నాం, ఇరాక్ యుద్ధాలు రెండూ ఒకే పాఠాన్ని నేర్పుతున్నాయని, వియత్నాం యుద్ధ వీరుడిగా తనకు ఆ పాఠం తెలుసని కెర్రీ పేర్కొన్నారు. 'వియత్నాం యుద్ధంలో పాల్గొన్న ఒక అనుభవజ్ఞుడిగా చెబుతున్నాను. దేని గురించి ఆ యుద్ధం చేయాలో మాకు చెప్పలేదు. పూర్తిగా అబద్ధాలు చెప్పారు. ముందు అమెరికా ప్రజలకు అబద్ధాలు చెప్పి.. ఆ తర్వాత వారి కొడుకులను, కూతుళ్లను యుద్ధానికి పంపమని అడగవద్దు' అని కెర్రీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై దాడి చేసేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను నెతన్యాహు ఎలా ఒప్పించారో న్యూయార్క్ టైమ్స్ వివరించింది. 'ఫిబ్రవరి 11న సిట్యుయేషన్ రూమ్‌లో, నెతన్యాహు మాట్లాడుతూ.. ఇరాన్‌లో పాలన మార్పునకు సమయం ఆసన్నమైందని అన్నారు. ఇస్లామిక్ రిపబ్లిక్‌కు అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త మిషన్ ముగింపు పలకగలదని నెతన్యాహు గట్టిగా వాదించారు' అని ఆ నివేదిక పేర్కొంది. 'ఇది మంచి ఆలోచనగానే అనిపిస్తోంది' అంటూ అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త ఆపరేషన్‌కు ట్రంప్ పచ్చజెండా ఊపారని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది.